రైతులకు యూరియా వెంటనే సరఫరా చేయాలి

జీడి రైతు సంఘం జిల్లా కార్యదర్శి అజయ్ కుమార్

విశాలాంధ్ర-పలాస: రైతులకు యూరియా, డిఏపి పొటాష్ వెంటనే సరఫరా చేయాలని జీడి రైతు సంఘంజిల్లా కార్యదర్శి తెప్పల అజయ్ కుమార్ ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. సోమవారం పలాస మండలం మాకన్నపల్లి సచివాలయం వద్ద రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న మాకన్నపల్లి రైతు సేవా కేంద్రానికి కేటాయిం చిన ఎరువులు,యూరియా, డిఏపీలు ఇంత వరకు రాలేదని,ఈ విషయమై సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులను అనేకమార్లు సంప్రదిం చిన రేపో.. మాపో ఏర్పాటు చేస్తామని చెప్పడమే తప్ప కార్య రూపం దాల్చనందున మాకనపల్లి రైతు సేవ కేంద్రం పరిధి రైతులు నిరసన ప్రదర్శనకు దిగారు. ఈ సందర్భంగా మాకనపల్లి సర్పంచ్ పైన దేసయ్య, ఉప సర్పంచ్ రాపాక పురుషోత్తంలు మాట్లాడుతూ ఈ ఖరీఫ్ సీజన్ పూర్తి కావస్తున్న మే మొదటి వారంలోనే రావలసిన ఎరువులు ఇంత వరకు రానందున రైతులు సేద్యానికి, జీడి కొబ్బరి తోటలకు ఎరువులు దొరక్క బ్లాక్ మార్కెట్లో రెట్టింపు ధరలకు కొనుక్కోవలసిన దుర్గతి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సచివాలయ కార్యదర్శి శ్రీదేవికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో పుచ్చా బాబూరావు, ఆర్ ముసలయ్య టి రాజు, బి ప్రసాద్, జి నీలకంతం, టి సింహాద్రి జే లోకనాథం, ఎస్ ధర్మారావు, బి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మెట్టూరును మండలంగా ప్రకటించాలి

ఎమ్మెల్యే మామిడికి వినతి పత్రం అందజేసిన టీడీపీ నేతలు

విశాలాంధ్ర ,కొత్తూరు. పాతపట్నం నియోజకవర్గం కొత్తూరు మండలంలోని ఉన్న మెట్టూరును నూతన మండలంగా ప్రకటించాలని మెట్టూరు పరిసర ప్రాంతాలకు చెందిన కూటమి ప్రభుత్వ నాయకులు, స్థానికులు, మేధావులు, ప్రజలు తమ తమ సంతకాలతో కూడిన వినతి పత్రంను పాతపట్నం నియోజకవర్గ శాసనసభ్యులు మామిడి గోవిందరావుకు అందజేశారు.దీనిపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించి ప్రభుత్వం దృష్టిలో పెట్టి మెట్టూరును కొత్త మండలంగా ప్రకటించేలా చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ సామాజిక వేత్త , ఏం.పి.ఏచ్చి డెవలపర్స్ అధినేత, టీడీపీ యువ నాయుకులు బామిడి రాజు,టిడిపి జిల్లా కార్యదర్శి గెడ్డవలస కమలాకర్, చుక్కా రాంబాబు, గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసం పరితపిస్తున్న నాయకుడు చంద్రబాబు

పింఛన్ పంపిణి చేసిన ఎమ్మెల్యే, ఎంపీ

విశాలాంధ్ర-రణస్థలం: లబ్ధిదారుల కళ్లల్లో ఆనందం కనబడుతోందని ఎన్టీఆర్ భరోసా చరిత్రలో నిలవబోతున్నదని, వికలాంగులు, వితంతు వులు, వృద్ధులకు ఎన్డీయే ప్రభుత్వం మనోధైర్యం కల్పిస్తోందని ఎమ్మెల్యే నడుకుదిటి ఈశ్వరరావు, విజయనగరం పార్లమెంట్ సభ్యులు కలిశెట్టి అప్పలనాయుడు తెలిపారు. సోమవారం మండలంలో వెంకటరావు పేటలో ఎంపీ, ఎమ్మెల్యే కలిసి పింఛన్ పంపిణి నిర్వహించారు. తదుపరి కోష్ట పంచాయతీ దువ్వానపేట లో పింఛన్ పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో పిసిని జగన్నాథం నాయుడు, పిన్నింటి బానోజీ నాయుడు, రౌతు శ్రీనివాసరావు, పైడి అప్పుడు దొర, ఎంపీటీసీ ఆసిరి నాయుడు, ఎంపీటీసీ వంశీ, దన్నాన రవీంద్ర, కొత్తకోట్ల సత్యమప్పుడు, గురాన రామా రావు, బొంతు రమణ, సుంకర ధనుంజయ్, ముక్కు ఆదినారాయణ, పిసిని అప్పలనాయుడు, ఎంపీటీసీ రాముడు, కరాటే లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు

అన్ని దానాల్లో అన్నదానం మిన్న

- ఎస్ ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: అన్ని దానాల్లో అన్నదానం మిన్న అని ఎస్ఎస్ ఆర్ చారిటబుల్ ట్రస్టు అధినేత డాక్టర్ సూర శ్రీనివాసరావు అన్నారు. నగరంలోని హయాతినగరం రెల్లివీధిలో రెల్లి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ముందుగా వినాయక విగ్రహానికి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న సూర శ్రీనివాసరావు, 44వ వార్డు టీడీపీ ఇన్‌చార్జ్ కవ్వాడి సుశీలలు మాట్లాడుతూ అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారని అన్నదానం చేయడం ఎంతో పుణ్యం కలుగుతుందన్నారు. ఏ దానం చేసినా మనిషికి సంతృప్తి ఉండదని అన్నం అందిస్తే మాత్రం కడుపు నిండిన తరువాత చాలు అని చెబుతారని, కావున మానవునికి అన్నదానం ద్వారా సంతృప్తి కలిగించగల మని వివరించారు. ఈ కార్యక్రమాలో వీధి పెద్దలు ఆకుల అప్పారావు, ఆకుల కృష్ణ, ఆకుల శివ, ఇట్రాల రమణ, ధనాల లక్ష్మీకాంత్, యూత్ ఆకుల దేవీ ప్రసాద్, నీలాపు జీవన్, ఆకుల నవనీత్‌రాజ్‌లతో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దార్శనికుడు, శ్రామికుడు సీఎం చంద్రబాబు : ఎమ్మెల్యే గౌతు శిరీష

విశాలాంధ్ర-పలాస: రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజకీయ జీవితంలో సెప్టెంబరు ఒకటో తేదీ కీలక దినమని,ఈ రోజుతో ఆయన తొలిసారిగా ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి 30 ఏళ్లు పూర్త యిందని, నాటి నుంచి నేటి వరకూ అలుపెరుగని శ్రామికుడిగా ఆయన పనిచేస్తూ, ఉమ్మడి ఆంధ్రా, నవ్యాంధ్రలోనూ చెరగని ముద్ర వేశారన్నారని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అన్నారు. సోమవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు దార్శనికత, పాలన విషయంలో ఉండే నిబద్ధత ఇప్పటి నాయకుల కు స్ఫూర్తిగా నిలవాలన్నారు. తన రాజకీయ జీవితానికి ఆయనొక స్ఫూర్తియని పేర్కొన్నారు. ప్రపంచ సాంకేతికతను అందుకుని పరుగులు తీయడంలో ఆయనకు ఆయనే సాటి అన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో పాలనాపరమైన సంస్కరణలు అమలు చేసి గొప్ప విజన్ ఉన్న నేతగా ఆయన పేరు చరిత్రలో నిలిచిపో యిందన్నారు. ఐటీ రంగం అభివృద్ధి, ముఖ్యంగా భాగ్యనగరి అభివృద్ధి తదితర పనులపై ఆయన చిర స్థాయిలో చెరగని ముద్ర వేశారన్నారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో గొప్ప గొప్ప పాల నాపరమైన సంస్కరణలకు ఆద్యుడు సీఎం చంద్రబాబు అని, నేడు హైదరాబాద్ విశ్వనగరిగా ఎంతో పేరు తెచ్చుకుందంటే గతంలో అలుపెరుగని శ్రామికుడిగా చంద్రబాబు చేసిన కృషే కారణమని పేర్కొన్నారు. ముఖ్యంగా రేపటిని అంచనా వేయడం, అవకాశాలను సృష్టించేందుకు ప్రాధాన్యత నివ్వడం, ప్రతి ఒక్కరినీ కలుపుకొని పోయే విధంగా నాయకత్వం ఉండడం.. కళ్లెదుట నిలిచే దృశ్యాలని వివరించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు హయాంలోనే పోలవరం, రాజధాని అమరావతి పూర్తవు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

చట్ట ప్రకారం అర్జీలు పరిష్కారానికి చర్యలు చేపట్టాలి

- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం స్పోర్ట్స్/క్రైం: చట్ట ప్రకా రం అర్జీలు పరిష్కారానికి పోలీసు అధికారులు చర్యలు చేపట్టి, సత్వరమే ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని జిల్లా ఎస్పీ కె.వి.మహే శ్వర రెడ్డి వెల్లడించారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన ప్రజా పిర్యా దులు స్వీకరణ (గ్రీవెన్స్) కార్యక్రమంలో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల ప్రజలు కోసం సోమవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు స్వీకరణ కార్యక్రమంలో వచ్చిన 51 పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు. అర్జీలు స్వీకరించిన వినతలను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించి, సాను కూలంగా స్పందించి వారి సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అధికారులతో తక్షణమే ఫోనులో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. పబ్లిక్ గ్రీవెన్స్‌లో పౌర సంబంధాలు, కుటుంబ, ఆస్తి గొడవలు, మోసపూరితమైనవి ఇతరత్రా అంశాలపై 51 పిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

ఏఎస్ఐ ఆదినారాయణ మృతి

విశాలాంధ్ర - పోలాకి : పోలాకి పోలీస్ స్టేషన్ లో గత మూడు ఏళ్లుగా ఎ ఎస్ఐగా విధులు నిర్వహి స్తున్న ఆదినారాయణ హఠన్ మరణం చెందారు. పోలీస్ శాఖలో మంచి పేరు సంపాదించుకున్న ఆది నారాయణ గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. అంపోలు జేమ్స్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ తుదిశ్వాస విడిచారు. పదోన్నతులపై ఎ ఎస్ ఐ స్థాయికి చేరుకున్నారు. అంకితభావంతో పనిచేసిన ఈయనకు పోలీస్ అధికారులు పలు మార్లు మన్ననలు అందించారు. మృతి చెందిన వార్త తెలుసుకొని నరసన్నపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎం శ్రీనివాసరావు, పోలాకి ఎస్ఐ రంజిత్, ఉన్నతాధికారులు ఆదినా రాయణ మృతదేహానికి నివాళులర్పించారు.

పనిచేయని ప్యానెల్ బోర్డు లతో అవస్థలు

విశాలాంధ్ర-మందస: పాఠశాల సముదాయాల కేంద్రమైన జి. ఆర్.పురం ఉన్నత పాఠశాలలో విద్యార్థుల అధునాతన బోధనకు ఉపయోగించే ప్యానెల్ లు(ఇంట్రక్టీవ్ ఫ్లాట్ ప్యానెల్స్) మూలాన పడ్డాయి. దీంతో స్కూల్ కాంప్లెక్ సమావేశాలలో పాల్గొంటున్న స్కూల్ అసిస్టెంట్‌లకు, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులకు కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయి. నెట్ కు సంబంధించి ఉన్నతాధికారుల సూచనలు, సలహాలు. విద్యా నిపుణుల వివరణలు ప్రదర్శించలేకపోతున్నారు.ఈ విషయమై ప్రధానోపాధ్యాయులు కర్నేన. రమణమూర్తి మాట్లాడుతూ పిడుగు పాటు కు గురై వివిధ గదుల లోని ఫ్యాన్లు కూడా పోయి విద్యార్థులు ఇబ్బందులకుగురవుతున్నారని విద్యాశాఖ దృష్టిలో పెట్టామని వెల్లడించారు.

స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

విశాలాంధ్ర-టెక్కలి: మండలంలోని స్థానిక తొలుసూరుపల్లి గ్రామంలో సోమవారం రేషన్ డిపో వద్ద కూటమి ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన ఆధునిక క్యూఆర్ కోడ్ స్మార్ట్ రేషన్ కార్డులను మాజీ ఎంపీటీసీ సభ్యులు నూక కనకారావు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వ్యవస్థను మరింత పారదర్శకంగా అమలుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ఆదేశాల మేరకు గ్రామంలో స్మార్ట్ కార్డు పంపిణీ చేసినట్లు తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికి కొత్త రేషన్ కార్డు అందుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతాల శ్రీనివాసరావు, సిగిలిపల్లి మదన్ కుమార్, వమారవెల్లి అశోక్ కుమార్ , గునా గోపాలరావు రేషన్ లబ్ధిదారులు పాల్గొన్నారు.

ఎన్టీఆర్ పెన్షన్‌ల పంపిణీ



విశాలాంధ్ర -సరుబుజ్జిలి: సరుబుజ్జిలి మండలంలోని కొత్తకోట గ్రామంలో టీడీపీ మండల అధ్యక్షులు అంబళ్ల రాంబాబు ఆధ్వర్యంలో ఎన్టీఆర్ భరోసా పెన్షన్‌ల పంపిణీ నిర్వ హించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు చెప్పిన విదంగా అర్హు లైన ప్రతీ ఒక్కరికి పెన్షన్ అందజేశారు. స్వార్థం కోసం తప్పుడు ప్ర చారం చేసే నాయుకులను నమ్మవద్దని, కూనా రవికుమార్ ఆధ్వ ర్యంలో బలమైన కూటమి ప్రభుత్వాన్ని చూసి ఓర్వలేక రోజుకో తప్పు డు ప్రచారం చేస్తున్నారని, అలాంటి అపోహలు నమ్మవద్దని రాంబాబు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశుద్ధ్య నిర్వహణకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలి: జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్



విశాలాంధ్ర-టెక్కలి: పారిశుద్ధ్య నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకో వాలని జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ అధికారులను ఆదేశించారు. సోమవారం టెక్కలిలోని పారిశుద్ధ్య నిర్వహణపై ఆయన పరిశీలన చేశారు. స్థానిక ఎన్టీఆర్ కాలనీలోని డ్రైనేజీలు, పారిశుద్ధ్య నిర్వహ ణను ఆయన అధికారులతో కలిసి పరిశీలించారు. ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలపై పర్యవేక్షణ చేయాలన్నారు. అనంతరం ఆయన మాట్లా డుతూ వర్షాకాలంలో దోమలతో మలేరియా టైఫాయిడ్ విషయ జ్వరాలు సీజనల్ వ్యాధులతో ప్రజలు అనారోగ్యాలు బారిన పడు తుంటారని, ఎప్పటికప్పుడు డ్రైనేజీ పరిశుభ్రంపై దృష్టి సారించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్ర త్తలపై అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఆర్డీఓ కృష్ణ మూర్తి, డిప్యూటీ ఎంపీడీఓ సింహాద్రి, ఈఓ శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.

ఆహారం రుచికరంగా ఉండాలి : ఎంఈవో

విశాలాంధ్ర-నందిగాం: విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనం రుచికరంగా ఉండాలని ఎంఈవో-2 చిన్నారావు అన్నారు. మండలం హరిదాసుపురం ప్రాథమిక పాఠశాలను సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల దస్త్రాలను పరిశీలించారు. ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు గురించి ప్రధానోపాధ్యాయిని విద్యావతిన అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని రుచి చూశారు.

పైడిగాం వాటర్ మెన్ గోపాల్ మృతి

విశాలాంధ్ర -సోంపేట: పైడిగాం ప్రాజెక్టుకు సంబంధించి సోంపేట మండలం సుంకిడి, బేసి రామచంద్రాపురం, జలంత్రకోట, గోకర్ణపురం, పలాసపురం, జింకి భద్రపం చాయతీలకు నీరు పారే పైడిగాం ఛానెల్ బాగోగులను ఎల్లవేళలా పరిశీ లిస్తూ అటు అధికారులకు ఇటు ప్రజాప్రతినిధులకు, సామాజిక కార్యకర్తలకు సమాచార మిచ్చి తరచూ సమస్యలను సరి చేయా లంటూ రైతుల తరపున ప్రయత్నాలు సాగిస్తున్న మర్ల గోపాల్ సోమ వారం మృతి చెందారు. పైడిగాం రైతాంగ కమిటీలో ఎంతో చురుగ్గా పాల్గొనే గోపాల్ మృతి పట్ల రైతాంగం తీవ్ర విచారం వ్యక్తం చేసింది. సోమవారం గోపాల్ కుటుంబాన్ని పరామర్శించి ఆయన చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు.

ప్రభుత్వ భూములు, చెరువుల ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

సీపీఐ నాయకులు సాలిన నారాయణ స్వామి

విశాలాంధ్ర-శ్రీకాకుళం టౌన్: కవిటి మండలం గొర్లెపాడు పంచాయతీలోని చాలా వరకు ప్రభుత్వభూములు, చెరువులు, కాలువలు, సంత లను కొందరు ఆక్రమిస్తున్నారని వాటిని రక్షించాల్సిన బాధ్యత అందరి మీద ఉందని, ఆక్రమణ కు గురైన ప్రభుత్వ భూములు స్వాదీనం చేసుకోవాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సాలిన నారాయణ స్వామి కోరారు. ఈ మేరకు సోమవారం గ్రీవెన్స్ లో జెసి ఫర్మాన్ అహమ్మద్ ఖాన్ కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భం గా నారాయణ స్వామి మాట్లాడుతూ గొర్లెపాడు పంచాయతీలో సర్వే నెం.167 సున్నాకోల చెరువు, గొర్లెగుండం చెరువు, సర్వే నెం.105 , తవుడు బంగ్లా చెరువు సర్వే నెం.114/3, పశువుల మేసే పోరంపోగు సర్వే నెం. 197/1, సంత స్థలం సర్వే నెం.136/5, కాలువ 105/1 నుండి 4 వరకు మరియు ఆర్మీ జవాన్ భూములు కూడా అన్యాక్రాంతం అవుతున్నాయన్నారు. అక్రమణకు గురైన భూములపై గతం లో ఎన్నో మార్లు అధికారులకు తెలియజేసినప్పటికి చర్యలు చెప్పట్టడం లేదని వాపోయారు. అక్రమణ కాబడిన మొత్తం భూముల పూర్తి సమాచారంతో వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించాలని విజ్ఞప్తి చేస్తులేని పక్షంలో ప్రత్యక్ష పోరాటానికి దిగుతామని తెలిపారు.

భావనపాడు ఫిషింగ్ హార్బర్ కల సాకరానికి కృషి చేస్తాం

మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు

విశాలాంధ్ర సంతబొమ్మాలి. మత్స్యకారుల జీవనోపాధికి భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి చిత్తశుద్ధి, అంకితభావంతో కృషిచేస్తానని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు. సంతబొమ్మాళి మండలం మత్స్యకార గ్రామమైన భావనపాడులో పేదల సేవలో భాగంగా, మత్స్యకార, దివ్యాంగులు, సామాజిక పింఛన్లు, క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ కు రేషన్ కార్డులను జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ తో కలిసి మంత్రి చేతుల మీదుగా సోమవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ, మత్స్యకారుల ఉపాధి, జీవనోపాధి పెంపొందించేందుకు చిరకాల స్వప్నమైన భావనపాడు ఫిషింగ్ హార్బర్ నిర్మాణానికి అంకితభావంతో కృషి చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వం మత్స్యకారులకు ఆయిల్ రాయితీని నిలిపివేసిందని, అధికారంలోకి వచ్చిన వెంటనే మత్స్యకారులకు ఆయిల్ రాయితీ బిల్లులను చెల్లింపు చేసినట్లు వివరించారు. భావనపాడులో విద్యుత్ సమస్యలను పరిష్కరించేందుకు సబ్ స్టేషన్లు ఏర్పాటుకు అవకాశాలను పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఖరీఫ్ సీజన్ రైతులకు సరిపడా యూరియాను పంపిణీ చేసామని, ఇంకా అవసరం మేరకు యూరియాను పంపిణీ చేయనున్నట్లు తెలిపారు. యూరియా బఫర్ నిల్వలను పంపిణీ చేయమని ఆదేశించినట్లు తెలిపారు. కేంద్రం నుండి గన్నవరం పోర్టుకు యూరియా స్టాక్ వచ్చిందని, త్వరలో జిల్లా కు అందుబాటులో ఉండనున్నట్లు చెప్పారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని, రైతుల ఆందోళన చందకుండా ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో విద్యా వ్యవస్థను గాడిన పెట్టి 16,700 ఉపాధ్యాయ ఉద్యోగ నియామకాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. కోటి రూపాయల వ్యయంతో హిరమండలం రిజర్వాయర్ నీటిని సుంకర జగన్నాథపురం నుంచి గ్రామానికి రప్పించి ఇంటింటికి తాగు నీటిని అందించనున్నట్లు తెలిపారు.సముద్ర తీర ప్రాంతాలైన వాడపేట, మధ్య పేట, కొత్తపేటను కలుపుతూ పర్యాటకంగా అభివృద్ధికి రహదాల నిర్మాణాలను చేపట్టనున్నామని మంత్రి తెలిపారు.

గ్రామంలో రూ.2.31 కోట్ల అభివృద్ధి పనులు.

భావనపాడు గ్రామంలో రూ.2.31 కోట్ల అభివృద్ధి పనులు మంజూరు చేసినట్లు మంత్రి తెలిపారు. రూ.1.21 కోట్లతో బీచ్ వరకు పర్యాటక రోడ్లను మంత్రి ప్రారంభించారు. రూ.1.10 కోట్ల గ్రామ అంతర్గత రహదారుల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. రూ.40 లక్షలలో నిర్మించిన పది చేపలు ఎండబెట్టుకునే ఫ్లాట్ ఫారాలను ప్రారంభించారు.దశలవారీగా మురుగు కాలువల నిర్మాణాలు జరుపనున్నట్లు తెలిపారు.

30ఏళ్ల క్రితం తొలిసారిగా సీఎంగా ప్రమాణం చేసిన చంద్రబాబు

3 దశాబ్ధాల కాలంలో అద్భుతాలు సృష్టించిన సి.బి.ఎన్ కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు

విశాలాంధ్ర-నరసన్నపేట: ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 30ఏళ్ళ క్రితం తొలిసారిగా ముఖ్యమంత్రిగా పదవీ ప్రమాణం చేసిన నారా చంద్రబాబునాయుడు, మూడు దశాబ్ధా కాలంలో అద్భుతాలు సృష్టించి, పేద, బలహీన వర్గాలను ప్రగతి బాటలో నడిపించారని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, సీనియర్ అడ్వకేట్, రోణంకి కృష్ణంనా యుడు అన్నారు. సోమవారం ఆయన విశాలాంధ్రతో మాట్లాడుతూ భారతదేశంలో మొట్ట మొదటిగా ప్రజల వద్దకు పాలన తీసుకు వచ్చి సంచలనం సృష్టించారని, జన్మభూమి కార్యక్రమాన్ని రూపొందించి ముందెన్నడూ చూడని ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారన్నారు. అలాగే బాలికల విద్యకు ప్రాధాన్యతనిచ్చి, సైకిళ్ళు పంపిణీ చేయటమే కాక మహిళలకు దీపం పథకం అందచేశారన్నారు. కులవృత్తులను గౌరవించి, బి.సిలకు ఆదరణ పథకాన్ని అందచేసి, ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమీషన్ సూచనలు అమలు చేసి, బి.సిలకు, మహిళలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. అంతేకాక మైనార్టీలకు సంక్షేమం, భద్రత అందచేస్తూ ప్రత్యేక పథకాలు రూపకల్పన చేసి, తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో డ్వాక్రా మహిళా సంఘాలు ఏర్పాటు చేసిన చంద్రబాబు కే దక్కుతుందన్నారు. అలాగే విద్యుత్ రంగ సంస్కరణలు అమలు చేయటమే కాక, ప్రైవైటు రంగంలో తొలి విమానాశ్రయం, టెలికాం రంగంలో సంస్కరణలకు కీలక సూచనలు చేశారన్నారు. పిపిపి విధానంలో నేషనల్ హైవేస్‌కు అంకురార్పణ చేసి, గ్రామ గ్రామాన రహదారులు నిర్మాణం చేసి, మారుమూల గ్రామాల అభివృద్ధికి శ్రీకారం చుట్టారన్నారు. దీనితోపాటు ఐ.టికి ప్రాధాన్యతనిచ్చి, హైటెక్ సిటీ నిర్మాణం, పెద్ద ఎత్తున ఇంజనీరింగ్ కళాశాలలు, ప్రతీ జిల్లాలో మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేశారని తెలిపారు.నదులఅనుసంధానంతో విజయం సాధించి, రియల్‌టైం గవర్నెన్స్ అందించి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధానిగా అమరావతి నిర్మాణం చేపట్టారని, ప్రస్తుతం పి-4 పథకంతో పేదరిక నిర్మూలనకు కృషి చేస్తున్న సిఎం, చంద్రబాబుకు, చైర్మన్, కృష్ణం నాయుడు అభినందనలు తెలియ చేశారు.

ప్రశ్నించే గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్న కూటమి ప్రభుత్వం

స్థానిక వైసీపీ నేత చింతాడ రవికుమార్

విశాలాంధ్ర-ఆమదాలవలస: రాష్ట్ర వ్యాప్తంగా ప్రస్తుతం ఉన్న ఎరువుల కొరత మరియు రైతులు ఎదుర్కొంటున్న ఇతర సమస్యలపై రైతన్నలకు మద్దతుగా మన జగనన్న పిలుపు మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డివిజన్ స్థాయిలో శ్రీకాకుళం పట్టణం కలెక్టర్ ఆఫీస్ దగ్గరలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద తలపెట్టిన నిరసన ర్యాలీని ఈ రైతు వ్యతిరేక కూటమి ప్రభుత్వం అడ్డుకునే కుట్రలో భాగంగా, ఆమదాలవలస నియోజకవర్గం నుండి ర్యాలీలో పాల్గొనేందుకు వైసిపి నాయకులు, కార్యకర్త లు, రైతులతో పాటు వెళ్తున్న ఆమదాలవలస నియోజకవ ర్గ ఇన్చార్జి చింతాడ రవికుమార్ ను తన కార్యాలయం వద్ద పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేయగా రవికు మార్ అక్కడే రోడ్డుపై బైఠాయించి తన నిరసన తెలియజేశారు. ఈ సందర్భంలో రవికుమార్ మాట్లాడు తూ సకాలంలో రైతులకు ఎరువులు అందించటం చేతకాని ఈ కూటమి ప్రభుత్వం వారికి మద్దతుగా నిరసన తెలియజేస్తుంటే అడ్డుకోవడం అన్యాయమని దీనిని రైతులపై కూటమి ప్రభుత్వ అణిచివేత ధోరణి గా పరిగణించాలని అన్నారు. వ్యవసాయం దండగ అన్న చంద్రబాబు మాటలే దీనికి నిదర్శనమని, రైతు లకు జరుగుతున్న అన్యాయం పట్ల ప్రశ్నించే గొంతు ను నొక్కే ప్రయత్నం ఈ కూటమి ప్రభుత్వం చేస్తుందని రవికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఆమదాల వస నియోజకవర్గంలోని పొందూరు బూర్జ ఆముదాల వలస సరుబుజ్జిలి మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

సంక్షేమాన్ని తెచ్చింది చంద్రబాబే

- ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్

విశాలాంధ్ర-కవిటి: సంక్షేమ పథకాలను ప్రజలకు పరిచయం చేసింది ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడేనని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ బెందాళం అశోక్ అన్నారు. చంద్రబాబు నాయుడు 30 ఏళ్ల క్రితం తొలిసారి ఇదే రోజు సీఎంగా బాధ్యతలు చేపట్టారు. మూడు దశాబ్దాల కాలంలో 4 పర్యాయాలు ముఖ్యమంత్రిగా పని చేసి 30 అతి కీలకమైన పథకాలు ప్రవేశపెట్టారు. మొదటిసారి ప్రజల వద్దకు పాలన తెచ్చి దేశంలోనే సంచలనం సృష్టించారు. అలాగే ప్రజల భాగస్వామ్యంతో జన్మభూమి కార్యక్రమం, క్లీన్ అండ్ గ్రీన్, మహిళలకు దీపం పథకం, కులవృత్తులకు ఆధరణ పథకం,ఎస్సీల రక్షణ కోసం పున్నయ్య కమీషన్ సూచనలు అమలు చేసి సంచలనం సృష్టించారు. అనంతరం బీసీలకు, మహిళలకు స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లు, మైనార్టీలకు సంక్షేమం వంటి పథకాలతో పాటు డ్వాక్రా మహిళా సంఘాలు ఏర్పాటు చేసి జాతీయస్థాయిలో గుర్తింపు పొందారు. అలాగే అన్నక్యాంటీన్లు ఏర్పాటు, రైతుల కోసం ఇజ్రాయిల్ నుంచి డ్రిప్ ఇరిగేషన్ టెక్నాలజీ తెచ్చిన ఘనత చంద్రబాబుదేనని అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి, పేదరిక నిర్మూలనకు పీ4, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం తెచ్చి పేదల జీవితాల్లో వెలుగులు నింపారని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు బెందాళం రమేష్, సూరాడ చంద్రమోహన్, బెందాళం తిరుమల కుమార్, టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదానం

విశాలాంధ్ర-పలాస: లయన్స్ క్లబ్ ఆఫ్ పలాస కాశిబుగ్గ ఆధ్వర్యంలో సోమవారం పలాస ముత్యమ్మ కోనేరు వద్దగల శ్రీ హనుమాన్ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లయన్ డా. తమ్మినాన పాపి నాయుడు కుమారుడు కిషన్ రిద్వి పుట్టినరోజు సందర్భంగా లయన్. వజ్ఞ బాబూరావు గారి చేతుల మీదుగా జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రెసిడెంట్ సింధిరి మధు, సెక్రటరీ తమ్మినాన మాధవరావు, ట్రెజరర్ నెమలిపురి అప్పారావు, హెచ్ వై దొర,వి. వెంకటరావు, దేముడు, శ్రీనివాస్ బ్రహ్మ, దువ్వాడ ఉమామహేశ్వర రావు, మొదలవలస మన్మధ రావు తదితరులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర

పేజీ:2

శ్రీకాకుళం

మంగళవారం 2, సెప్టెంబర్ 2025

ఘనంగా ఎంపీపీ డొక్కరి దానయ్య జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-మందస: క్రమశిక్షణకు, కార్య దీక్షకు పర్యాయపదం మందస మండలం ఎంపీపీ డొక్కరి దానయ్య జన్మదిన వేడుకలు పలాస వైసీపీ కార్యాలయం ప్రగతి భవన్‌లో సోమవారం మాజీ మంత్రి డాసీదిరి అప్పల రాజు, మండ స మండలం వైసీపీ నాయకులు, కార్యకర్తల సమక్షంలో ఘనంగా జన్మదిన వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా దానయ్యకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మందస మండలం పార్టీ అధ్యక్షులు డబ్బి.జనీ రెడ్డి, ఉపాధ్యక్షులు పీతంబరం, జిల్లా కార్యదర్శి అగ్గన్న, సూర్యనారాయణ,జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి మడియా.రాయకృష్ణ, యువ జన కార్యదర్శి సార. రవి కుమార్, నియోజకవర్గం యువజన అధ్యక్షులు దున్న.హరికృష్ణ, డాక్టర్స్ విభాగం అధ్యక్షులు మట్ట. జయరాం, సాంస్కృతిక అధ్యక్షులు మామిడి. కృష్ణారావు, నియోజకవర్గం భూత్ కమిటీ కన్వీనర్ చింతాడ. గణపతి, మాజీ పీపీసీ అధ్యక్షులు సొర్ర. ధిల్లీరావు, మండల ప్రధాన కార్యదర్శి సురేష్ పాణిగ్రాహి,మండల కార్యదర్శి గంపు. జగదీశ్, సర్పంచులు గున్న. రమణ, మామిడి. సింహాద్రి, బత్తిన. తెదేశ్వరరావు, బొడ్డు. ఉమాపతి, బహాడపల్లి పంచాయతీ పార్టీ అధ్యక్షులు మామిడి తులసయ్య, సోషల్ మీడియా సభ్యులు కొల్లి. రామారావు, బహాడపల్లి పంచాయితీ నాయకులు పాల్గొన్నారు.

వికలాంగులకు కూటమి ప్రభుత్వం తోనే సంక్షేమం

విశాలాంధ్ర-నరసన్నపేట: రాష్ట్రంలో వికలాంగులకు కూటమి ప్రభుత్వంతోనే సంక్షేమ పథకాలు అమలవుతాయని కళింగ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్, రోణంకి కృష్ణంనాయుడు, మేజర్ పంచాయితీ వైస్ సర్పంచ్, సాసుపల్లి కృష్ణబాబు అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీనగర్-3వీధిలో అంపలం లిఖిత అనే మహిళకు దయానిస్ నిమిత్తం రూ.10వేలు పెన్షన్ అందచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత వైసిపి ప్రభుత్వ హాయంలో అనర్హులైన వ్యక్తులు నకిలీ ధ్రువపత్రాలు సృష్టించి వికలాంగుల పెన్షన్లు తీసుకున్నారని, వీరిని దృష్టిలో పెట్టుకొని, కూటమి ప్రభుత్వం నకిలీలకు పెన్షన్లు రద్దు చేసిందని, అర్హులైన వికలాంగులందరికీ పెన్షన్ అందించేందుకు సిద్ధంగా ఉందన్నారు.

కళాకారులకు ఘన సత్కారం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం జగతి గ్రామం సమ్మవీధిలో వరసిద్ధి వినాయక ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ మేరకు సోమవారం స్వామివారికి ప్రత్యేక పూజలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా విశ్రాంత డిఎస్పి ఎస్ వి వి ప్రసాదరావు, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో కళాకారులకు ఘనంగా సత్కరించారు. అనంతరం గ్రామంలో అన్నసంతర్పణ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు, యువకులు పాల్గొన్నారు.

ఎర్రగోవిందపుట్టుగలో మెగా రక్తదాన శిబిరం

విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం ఎర్రగోవింద పుట్టుగలో వినాయక చవితి 42వ వార్షికోత్సవం సందర్భంగా సోంపేటలోని ఉద్దానం బ్లడ్ బ్యాంకు సౌజన్యంతో చింతామణి యువజన సంఘం సభ్యులు సోమవారం మెగా రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని కవిటి సర్పంచ్ సర్పంచ్ పూడి.లక్ష్మణరావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఇందులో 40 మంది యువకులు రక్తాన్ని దానం చేశారు. ఈసందర్భంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర నరేష్, గ్రామ పెద్దలు ఎర్ర దొంబరు, లక్ష్మీ, ఈపరి జగన్నాధరావు, ఈపరి రమణ, పాల్గొన్నారు.

144 మద్యం సీసాలతో వ్యక్తి అరెస్టు

విశాలాంధ్ర-ఆమదాలవలస: అక్రమంగా 144 మద్యం బాటులను నిలువ ఉంచిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆమదాలవలస పట్టణంలో చెందిన గుద్ద రాము అక్రమంగా మద్యం కలిగి ఉన్నాడన్న సమాచారంతో ఎస్సై సనపల బాలరాజు సిబ్బందితో కలిసి తనిఖీ నిర్వహించగా 144 మద్యం సీసాలను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. వాటిని నిలువ ఉంచిన వ్యక్తి రామును సోమవారం ఆమదాలవలస జూనియర్ సివిల్ జడ్జ్ వద్ద హాజరు పరిచి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.

జీవిత బీమా సంస్థ అంటే ప్రజలకు విశ్వాసం: మేనేజర్ వెంకటరావు

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: భారతీయ జీవిత బీమా సంస్థ ప్రజల విశ్వాసం చూరగొన్న ఏకైక సంస్థ అని అందుకే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ సాధించింది అని బ్రాంచ్ మేనేజర్ ఎస్ వి వెంకటరావు అన్నారు. కోటబొమ్మాళి ఎల్ఐసి సాటిలైట్ బ్రాంచ్‌లో సోమవారం జీవిత బీమా సంస్థ69వ వ్యవస్థాపక దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ కార్యక్రమం లో స్థానిక ఇండియన్ బ్యాంకు మేనేజర్ కిరణ్ కుమార్ ముఖ్య అతిథి గా పాల్గొ న్నారు. ముందుగా కేక్‌ను ప్రజలని చేశారు. అనంతరం జరిగిన కార్యక్రమం లో మేనేజర్ మాట్లాడుతూ సంస్థ అత్యంత పురోభివృద్ధి చెందుతున్న ప్రపంచం లోనే ప్రజలు నమ్మకం పొందిందన్నారు. ఈ కార్యక్రమం లో బ్రాంచ్ ఏఓ సతీష్ కుమార్, డెవలప్‌మెంట్ ఆఫీసర్స్ పోలినాయుడు, దివాకర్, శ్రీధర్, నరేష్ లు, ఎస్ఐ ఎల్ఐసి ఎజెంట్ రమణ, ఎం చంద్రరావు, జి అప్పన్న, ఆర్ జగన్నాధం, జి లక్ష్మణరావు, బాలకృష్ణ అర్జున, ఏజెంట్లు పాల్గొన్నారు.

బాల్య వివాహాలు నిర్మూలనకు కృషి చేయాలి : జూనియర్ సివిల్ జడ్జి సౌమ్య

విశాలాంధ్ర-ఆమదాలవలస: బాల్య వివాహాలపై ప్రతి ఒక్కరూ అవగాహన పొందాలని బాల్య వివాహ నిరోధ చట్టాన్ని అమలు జరిగేలా చూడాలని ఆమదాలవలస మున్సిఫ్ మెజిస్ట్రేట్ కోర్ట్ జడ్జి సౌమ్య తెలిపారు. సోమవారం అర్బన్ సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్యఅతిథిగా మాట్లాడుతూ ఆడపిల్ల ప్రాంతాల్లో ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వీటి పైన అవగాహన చేసి 18 సంవత్సరాల లోపు బాలికలకు పెళ్లిళ్లు చేస్తే అనేక ఇబ్బందులు వస్తాయని వాటికి వివరించి అవగాహన కల్పించాలన్నారు. కౌమా ర దశలో వాళ్ళ బాల్యాన్ని కోల్పోతారని ఈ బాల్యవి వాహాలను పై అవగాహన కల్పించి పిల్లలకు చదువుపై శ్రద్ధను పెంపొందించాలన్నారు. చట్టాలపై అవగాహన బాల్యవివాహాల నియంత్రణ పై తండ్రులో వివరించా లన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ అర్బన్ సంస్థ నూక సన్యాసిరావు మాట్లాడుతూ అర్బన్ సంస్థ 33 సంవత్స రాలుగా గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు చేస్తూ 1098 ఫోన్ చేస్తే వాళ్ళు తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ చ్చారా వివరిస్తున్నా మన్నారు. ఈ కార్యక్రమంలో ఈ న్యాయ విజ్ఞాన సదస్సు ద్వారా బాల వివాహాలను రూపుమాపడానికి అందరూ కృషి చేయాలని పలువురు తెలిపారు. ఏజీపీ పేరాన పోలినాయుడు, కింతలి శ్రీనివాసరావు, స్టాండింగ్ కౌన్సిల్ చాప ర విజయలక్ష్మి తమ్మినేని అన్నం నాయుడు పైడి వరాహ నరసింహులు, బొడ్డేపల్లి మోహన్ రావు, అన్నం నాయుడు ఉపాధ్ కోఆర్డినేటర్ సంస్థ బి శంకర్రావు సీతవో మన్యం సధి ఉత్పత్తిదారుల కంపెనీ ఎం రవీంద్రనాథ్ బట్టు సీతావో మా తోట పలస ఉత్పత్తి దారుల కంపెనీ అలగాని అర్బన్ సిబ్బంది యూత్ లీడర్లు న్యాయ సదస్సులో పాల్గొన్నారు.

35 వేలకు వినాయక లడ్డు వేలం

విశాలాంధ్ర-కోటబొమ్మాళి: స్థానిక కొత్తపేట గ్రామంలో సోమవారం రాత్రి నిర్వహించిన వినాయక లడ్డు వేలం పాటలు కొత్తపేట చెందిన సాయి కోమలి మెడికల్ షాప్ యజమాని పట్నాన షణ్ముఖరావు 35 వేలకు పాట దక్కించుకున్నారు. ప్రజలు లడ్డు వేలంపాటకు పెద్ద ఎత్తున పోటీ పడుతుంటారు. దక్కించుకున్న వారు ఆ లడ్డును గ్రామంలోను చుట్టుపక్కల బంధువుల మిత్రులకు పంపిణీ చేస్తుంటారు.

అర్హులైన దివ్యాంగులు ఆందోళన చెందవద్దు :ఎమ్మెల్యే, బగ్గు

విశాలాంధ్ర-నరసన్నపేట: నియోజకవర్గంలో అర్హులైన దివ్యాంగులు ఎటువంటి ఆందోళనలు చెందవద్దని, కూటమి ప్రభుత్వం వికలాంగులందరికీ పెన్షన్ అందిస్తుందని ఎమ్మెల్యే, బగ్గు రమణమూర్తి అన్నారు. సోమవారం మండలంలో మాకివలస గ్రామంలో ఆఎన్టీఆర్ భరోసా పెన్షన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రమణమూర్తి మాట్లాడుతూ వికలాంగులకు తమకు అన్యాయం జరుగు తుందని ఆవేదన చెందవద్దని, ఎటువంటి వికలాంగత్వం లేనివారు నకిలీ ధృవపత్రాలు సమర్పించుటంతో ఈ ఇబ్బందులు వచ్చాయన్నారు. అర్హులైన దివ్యాం గులందరికీ సంక్షేమ పథకాలు కొనసాగుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో వంశ ధార డిస్ట్రిబ్యూటరీ కమిటీ ఛైర్మన్, కిమ్మ చంద్రశేఖర్, యూనిట్ ఇంచార్జ్, యాళ్ల వేణుగోపాలరావు పాల్గొన్నారు.

రండి టిఫిన్ చేద్దాం..

రోడ్డు ప్రక్కన దుకాణం లో టిఫిన్ చేసిన ఎమ్మెల్యే ఎన్ఈఆర్

విశాలాంధ్ర-రణస్థలం: మండలంలో ఎన్టీఆర్ పింఛన్ పంపిణీ సందర్భంగా ప్రతి నెల ఏదో ఒక పంచాయతీ లో పెన్షన్ పంచడం, తదుపరి రోడ్డు ప్రక్కన ఉన్న ఏదో ఒక టిఫిన్ సెంటర్ లోకి వెళ్లి ఒక సామాన్యుడిలా టిఫిన్ చేయడం.. జనాలకు అందుబాటులో ఉండే నాయకుడుగా వారితో కలసిపోవడం.. ఏ హంగు ఆర్భాటం లేకుండా తనదైన చిరునవ్వుతో నలుగురితో నడవడం.. నిండైన పలకరింపు సాదాసీదాగా ఉండే గ్రామీణ వాతావరణంలో టిఫిన్ సెంటర్ లో నాయకులతో కలిసి అల్పాహారం మన ఎచ్చెర్ల ఎమ్మెల్యే ఎన్ఈఆర్ తీసుకున్నారు. ఆయనతోపాటు టీడీపీ నాయకులు వినిరి జగన్నాధం నాయుడు తదితరులు వున్నారు.

క్విజ్ పోటీల విజేతలకు బహుమతులు అందజేత

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: వినాయకచవితి నవరాత్రులు ఉత్సవాలలో భాగంగా సంత బొమ్మాళి మండలం, దంది గోపాలపురం పెద్దవీధిలో కళింగ కల్చరల్ అసోసి యేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి క్విజ్ పోటీలు సోమవారం నిర్వహించారు. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ స్థానాలలో సంత బొమ్మాళి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు కైవసం చేసుకున్నారు. తృతీయ స్థానంలో భోరుభద్ర వివేకానంద పాఠశాల విద్యార్థులు నిలిచారు. ఈ కార్యక్రమంలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గ్రామ పెద్దలు, మాజీ సర్పంచ్ ఆరంగి జనం తరావు, తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు బెండి అరుణ్ కుమార్, బాలకృష్ణరావు నాయుడు చేతుల మీదుగా బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్ది సూరిబాబు మాస్టర్, చెక్క రమేష్ మాస్టర్, కంచు భాస్కరరావు మాస్టర్, లక్ష్మీనారాయణ మాస్టర్, ఇప్పిలి గోవిందరావు,%ఈమోహిని, కళింగ కల్చరల్ అసోసియేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

తెల్లవారగానే పింఛను పంపిణీ

విశాలాంధ్ర-సోంపేట: 1వ తేదీ తెల్లవారగానే సామాజిక పింఛన్లు పంపిణీ సంబరంలా మొదలైంది. సోంపేట పట్టణంతో పాటు గ్రామాల్లోను గ్రామ వాచ వాయితీల సిబ్బంది, సచివాలయాల సిబ్బంది, వెలుగు సిబ్బంది, టీడీపీ కార్యకర్తలు, నాయకులు ఇంటింటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి పింఛను అందించారు. సూర్యోదయ వేళ నెల ఆరంభం నాడు చేతికి వేల రూపాయల డబ్బులు అందడంతో పింఛను లబ్ధిదారు లు మోముల్లో చిరునవ్వులు వర్ధిల్లాయి. ప్రభుత్వ ఉద్యోగికి కూడా 1వ తారీ ఖున అందుతుందో లేదో గాని సామాజిక పింఛనుదారులకు మాత్రం ఠంచనుగా అం దించడం పట్ల వారి ఆనందం చెప్పలేనిది కాదు.

గొల్లకంచిలి రైల్వే ఓవర్‌బ్రిడ్జ్ వంతెనకు త్వరలో టెండర్లు

విశాలాంధ్ర-సోంపేట: కంచిలి మండలం గొల్లకంచిలికి వెళ్లే మార్గంలో రైల్వే ఓవర్ బ్రిడ్జ్ నిర్మాణానికి త్వరలో టెండర్లు పిలవనున్నట్లు డిప్యూటీ చీఫ్ ఇంజనీర్ నాయక్ పేర్కొన్నారు. పంచాయితీరాజ్ విత ధనుంజయతో కలిసి సోమవారం పరిశీలన చేశారు. ఆర్అండ్‌బి చీఫ్ ఇంజనీర్ సుకన్య కూడా ఈ ఫైల్‌పై ఇప్పటికే క్లియరెన్స్ ఇచ్చిన విషయం తెల్పింది. ఈ వంతెన నిర్మాణం గూర్చి ఐదేళ్లు భువనేశ్వర్‌లో రైల్వే ఉన్నతాధికారులను కెఆర్ ఆర్ ఉమానని సభ్యులు శ్రీనివాస రౌతో ప్రస్తావించిన సంగతి తెల్పింది. దీని పట్ల కంచిలి మండల టీడీపీ అధ్యక్షుడు మాదిన రామారావు, యువనేత మాదిన ప్రదీప్ హర్షం వ్యక్తం చేశారు. ఇదే సమస్యపై వెంటనే నిధులు మంజూరు చేయాలని కోరుతూ కేంద్ర పౌర విమానయానశాఖామంత్రి కింజరాపు రామ్మోహన్‌నాయుడుకు వినతి పత్రాలను అందజేసిన సంగతి తెల్పింది. వంతెన నిర్మాణం జరిగితే కంచిలి మండలంలో అనేక గ్రామాల ప్రజలకు, విద్యార్థు లకు రాకపోకలకు ఎంతో సదుపాయం కలుగుతుంది.

క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ

విశాలాంధ్ర-సంతబొమ్మాళి: గ్రామంలో క్యూఆర్ కోడ్ ఆధారిత కొత్త స్మార్ట్ రేషన్ కార్డులను మంత్రి చేతుల మీదుగా లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుని ప్రజలకు మేలు జరగాలన్నదే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. నెల రోజులు రేషన్ షాపులో అందుబాటులో ఉంచుతామన్నారు. బియ్యం అవసరం లేదవారికి ప్రత్యామ్నాయంగా కావలసిన నిత్యవసర వస్తువులను తీసుకునే విధంగా అందుబాటులో ఉంచుతామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పీరు కళ్ల విశ్వప్రసాద్, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు కింజరాపు హరిప్రసాద్, జిల్లా ట్రైనీ సహాయ కలెక్టర్ దొనక పృథ్వీ రాజ్, జాయింట్ కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, డీఆర్డిఏ పిడి ఎన్ .కిరణ్ కుమార్, జిల్లా మత్స్య శాఖ ఉపసంచాలకులు వి. సత్యనారాయణ, జిల్లా పర్యాటక శాఖ అధికారి వి.నారాయణ రావు, ఆర్డీఓ ఎం. కృష్ణమూర్తి, ఎంటర్టికల్ పిడి సిహెచ్ కృష్ణమూర్తి, వ్యవసాయ అధికారి అప్పా రావు, ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ రామకృష్ణ, మెరైన్ సబ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, సంతబొమ్మాళి మండలం పిఏసిఎస్ చైర్మన్ బాచెల్లి కాంతారావు, సంతబొమ్మాళి మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు జీరు భీమారావు, రెడ్డి అప్పన్న, తెలుగుదేశం పార్టీ నాయకులు మెండ అప్పారావు, సూరాడ ధనరాజు, అల్లుపల్లి పోతయ్య, కూచెట్టి భాను ప్రకాష్, శవ్వాన ప్రసాదరావు, తహసీల్దార్ హేమసుందరరావు, ఎంపీడీవో పి.జయంతి ప్రసాద్, బెక్కలి జనసేన పార్టీ సమన్వయకర్త కణితి కిరణ్ కుమార్, డిప్యూటీ ఎంపీడీవో దుంపల శ్రీనివాసరావు, తెదేపా సీనియర్ నాయకులు జై తులసిదాస్, గోరకల ఆదినారాయణ, అల్ల రాజేష్, అల్ల దానేసు, టంకాల రామారావు, చింతాడ భీమారావు, తదితరులు, పాల్గొన్నారు.

పోలీసు శాఖకు అందించినసేవలు చిరస్మరణీయం

- జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి

విశాలాంధ్ర-శ్రీకాకుళం సౌత్(క్రైం): సుదీర్ఘకాలం జిల్లా పోలీసు శాఖకు పోలీసు ఉద్యోగస్తులుగా అందించిన సేవలు చిరస్మరణీయమని, ఉద్యోగ విరమణ పొందిన పోలీసు ఇన్స్పెక్టర్ టి.త్రినేత్రి, సబ్ ఇన్స్పెక్టర్లు గఫూర్, వరద రాజులు సేవలను జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి కొనియాడారు. జిల్లాలో మహిళా పోలీసు స్టేషన్ మహిళ ఇన్స్పెక్టర్ టి.త్రినేత్ర, ట్రాఫిక్ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ వరదరాజులు, ఎస్సీ పోలీసు స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ గఫూర్ విధులు నిర్వహిస్తూ ఆగస్టు 31, ఆదివారం ఉద్యోగ విరమణ పొందారు.వీరి ముగ్గురికి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలోని జిల్లా ఎస్పీ అధ్యక్షతన సన్మాన కార్యక్రమం నిర్వహించి, ఘనంగా సత్కరించి పూలమాలలు వేసి జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ జిల్లా పోలీస్ శాఖలో సుదీర్ఘ కాలం వివిధ హోదాలలో అంకితభావంతో విధులు నిర్వర్తించి పోలీసు శాఖకు మంచి సేవలు అందించారని, విధి నిర్వహణలో ఎన్నో సమస్యలు ఎదుర్కొన్నప్పటికీ వెక్కడ రాజీపడకుండా ఉద్యోగ బాధ్యతలు చక్కగా నిర్వర్తించారని ఎస్పీ అభినందించారు. ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా తెలపాలని జిల్లా పోలీస్ శాఖ అండగా ఉంటుందని భరోసా కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు కెవి రమణ, పి .శ్రీనివాసరావు, కార్యాలయ ఏ.ఓ సి.హెచ్.గోపీ నాథ్, సిఐలు సూర్య చంద్రమౌళి,నాగరాజు పోలీస్ అసోసియేషన్ అధ్యక్షుడు కృష్ణమ నాయుడు,ట్రెజరర్ భుజంగ రావు, సభ్యులు జగదీశ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

అధిక ధర పలికిన వినాయకుని లడ్డూలు



విశాలాంధ్ర-కవిటి: కవిటి మండలం డి.గొనప పుట్టుగ గ్రామంలో శ్రీ సిద్ది వినాయక పూజ కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా గొనప ప్రభాకరరావు కుటుంబ సభ్యులు విగ్రహాన్ని ఏర్పాటు చేశారు. వినాయక మహా ప్రసాదంగా 51 కేజీల లడ్డును బల్లెడ మోహనరావు, ధనలక్ష్మి దంపతులు ఏర్పాటు చేశారు.ఐదవ రోజు కార్యక్రమంలో భాగంగా శ్రీ ప్రతిభ యువజన సంఘం ఆధ్వర్యంలో ఉదయం స్వామి వారి పూజ, మృత్యుంజయ హోమం, అన్న ప్రసాద కార్యక్రమం చేపట్టారు.అనంతరం శ్రీ సిద్ది వినాయక మహాప్రసాదంగా ఉంచిన లడ్డుకు వేలంపాట చేపట్టారు. ఈ వేలంపాటలో 51 కేజీల పెద్ద లడ్డు, 15 తులాలు వెండిని రూ.1,201 లక్షలకు కరగాన (సాయి వల్లభ) పోలయ్య, లయ దంపతులు కైవసం చేసుకున్నారు. అలాగే రెండు కేజీల చిన్న లడ్డు బెందాళం భువన్ చంద్ర, సోనియా దంపతులు రూ. 75,500 వేలకు కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, చిన్నారులు, ప్రతిభ యువజన సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ధర్మాన కృష్ణదాస్‌ను అడ్డుకున్న పోలీసులు

విశాలాంధ్ర-నరసన్నపేట: వైసిపి జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, ధర్మాన కృష్ణదాస్‌ను సోమవారం మండలంలోని మడపాం టోల్‌ప్లాజ్ ముందు నరసన్నపేట పోలీసులు అడ్డుకున్నారు. జిల్లాలో యూరియా కొరత ఉండటంతో శ్రీకాకుళం డివిజన్ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో వైసిపి ఆధ్వర్యంలో శ్రీకాకుళం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేసేం దుకు ఆయన స్వగ్రామం మబగాం నుండి బయలుదేరి వెళ్తుండగా, సి.ఐ, ఎం.శ్రీనివాసరావు, ఎస్.సిహెచ్. దు ర్గాప్రసాద్ తన సిబ్బందితో మడపాం టోల్‌ప్లాజా వద్ద కృష్ణదాస్ కారును అడ్డుకున్నారు. అనంతరం పై అధికారుల ఆదేశాల మేరకు కృష్ణదాస్‌ను పోలీసులు శ్రీకాకుళం వెళ్ళేందుకు అనుమతి ఇవ్వటంతో వైసిపి శ్రేణులతో కృష్ణదాస్ శ్రీకాకుళం వెళ్లారు. ఈ కార్యక్రమంలో పోలాకి జెడ్పిటిసి, డా.ధర్మాన కృష్ణచైతన్య, ఎంపిపి, ఆరంగి మురళీధర్, వైసిపి నాయకులు, చింతు రామారావు, కె.సిహెచ్.వి.గుప్త, ధర్మాన పద్మప్రియ, బీచారపు శ్యామ్, రాజాపు అప్పన్న, ముద్దాడ భైరినాయుడు, కనపల శేఖర్‌రావు, బగ్గు రమణయ్య, పొన్నాన దాలినాయుడు, పాగోటి గోవిందరావు, తోట భార్గవ్ పాల్గొన్నారు.

ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేసిన - ఎమ్మెల్యే బగ్గు.

విశాలాంధ్ర-పోలాకి: కూటమి ప్రభుత్వంలో దివ్యాంగులకు ఎటువంటి అన్యాయం జరగదని ఎమ్మెల్యే బగ్గు రమణమూర్తి తెలిపారు. పోలాకి మండలం మబగాం గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లను అందజేశారు. గత ప్రభుత్వ హయాంలో కొన్ని నకిలీ వికలాంగ పత్రాలు పొందడంతో కొంత గందరగోళ పరిస్థితి ఏర్పడిందన్నారు. దీనిపై నిజ నిర్ధారణకు వైద్య పరీక్షలు చేపట్ట డం జరిగిందని వివరించారు. ఏది ఏమైనా అర్హులైన వికలాంగులకు పెన్షన్లు కూటమి ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సూర్య ప్రకాశ్ కూటమి నాయకులు కార్యకర్తలు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసులను ఆశ్రయించిన రైతులు

విశాలాంధ్ర-కవిటి: కవిటి ప్రాంతంలోని కొబ్బరితోటల్లో వేసిన అంతర పంటలు, కొబ్బరిమొక్కలను గొర్రెల మందలు నాశనం చేసు న్నాయని రైతులు వాపోతున్నారు. ఈమేరకు గొర్రెలను వెంటపెట్టుకుని రైతులు సోమవారం కవిటి పోలీసులను ఆశ్రయించారు. వర్షాకాలం సీజనులో రైతులు తమ తోటల్లో జీడి, మామిడితో పాటు కొత్తగా కొబ్బరిమొక్కలు నాటుకుంటారు. అలాగే పచ్చిగొర్లి, జీనుగు మొక్కలను పెంచుతుంటారు. వాటిని ఈసీజనులో బ్రతకనిస్తే చాలు అని రైతులు ఎదురుచూస్తూ ఉంటారు. దాంతో గొర్రెల మందలు వేసేసరికి పచ్చిన వారు రాత్రి వేళల్లో ఒకటిరెండు తోటల్లో ఉండి ఉదయం సమయాల్లో ఇతర తోటల్లో వదిలివేస్తుంటారు. దాంతో తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని రైతులు చెబుతున్నారు. గొర్రెల యజమానులను ప్రశ్నించినా దాదులకు పాల్పడుతున్నారని కవిటి, జగతి, బెజ్జిపుట్టుగ గ్రామాలకు చెందిన రైతులు వాపోతున్నారు.

ఉద్దానం కొబ్బరిపై కోకోనట్ బోర్డు శీతకన్ను

నేడు ప్రపంచ కొబ్బరి దినోత్సవం

విశాలాంధ్ర-సోంపేట: కొబ్బరిలో సాగు విస్తీర్ణంలో రెండవ స్థానంలో ఉన్నప్పటికీ నాణ్యతలో మొదటి స్థానంలో ఉన్న శ్రీకాకుళం జిల్లా ఉద్దానం కొబ్బరి పంటపై జాతీయ కోకోనట్ బోర్డు శీతకన్ను వేసిందని చెప్పాలి. జిల్లాలోని ఇచ్చాపురం, పలాస నియోజకవర్గాల్లో ఎచ్చెర్ల నియోజకవర్గంలో కొబ్బరిపంట విస్తారంగా సాగులో ఉన్న సంగతి తెల్సిందే. జిల్లాలో సుమారు 25వేల ఎకరాల్లో ఈ పంట సాగులో ఉందని చెప్పవచ్చు. ఇటువంటి కొబ్బరి సాగుకు ప్రాంతంలో పంట మరింత అభివృద్ధి చేసేందుకు గతంలో చికాఫ్ అనే సంస్థ ద్వారా ఇచ్ఛాపురం కేంద్రంగా కొంత ప్రయత్నం జరిగి రైతులకు కొబ్బరికి అవసరమైన ఎరువుల పంపిణీ కొబ్బరి, జీడిమొక్కలు పంపిణీ చేపట్టిన సంగతి తెల్సిందే. కాలక్రమేణా సుమారు ఐదేళ్లుగా కొబ్బరి అభివృద్ధి బోర్డు నుంచి కనీస సహకారం లేకపోవడంతో ఈ ప్రాంత కొబ్బరి రైతాంగం తీవ్ర ఆవేదన చెందుతున్నారు. జాతీయ స్థాయిలో అన్ని రాష్ట్రాల్లోను కొబ్బరి అభివృద్ధికి అన్ని విధాలుగా సహకరించాల్సిందిగా కోకోనట్ బోర్డు శ్రీకాకుళం జిల్లా పట్ల శీతకన్ను వేయడంలో అంతర్యం ఏమిటని నిలదీస్తున్నారు. ఈ విషయంలో జిల్లాకు చెందిన ఎంపీ కేంద్రమంత్రిగా ఉన్నప్పటికీ బెక్కలి ఎమ్మెల్యే రాష్ట్ర వ్యవసాయ మంత్రిగా ఉన్నప్పటికీ విషయంలో చొరవ చూపడం లేదంటూ విమర్శలు వినిపిస్తున్నాయి. ఇచ్ఛాపురంనకుచెందిన రైతు అభ్యుదయ వాది జోహార్‌ఖాన్ నేతృత్వంలో సుమారు 6వేల మంది కొబ్బరి రైతులతో కొబ్బరి ఉత్పత్తిదారుల సొసైటీలను గ్రామాల్లో ఏర్పాటు చేసి సుమారు పంచకు పైగా సొసైటీలతో జిల్లాస్థాయిలో ఒక ఫెడరేషన్‌ను చికాఫ్ పేరుతో సుమారు ఏపిదేళ్ల క్రితం ఏర్పాటు చేసిన విషయం తెల్సిందే. ఈ ఫెడరేషన్‌ను కొబ్బరి అభివృద్ధి బోర్డుకు అనుసంధానం చేస్తూ ఫెడరేషన్ ద్వారా అందులో సభ్యులైన రైతులందరికీ కొబ్బరి బోర్డు ద్వారా సహకారం అందించి ఉద్దానం కొబ్బరి అభివృద్ధికి తోడ్పాటునివ్వాలన్నదే చికాఫ్ లక్ష్యం. ఈ విధంగా బలోపేతమైన రైతుల ఫెడరేషన్ పట్ల అప్పట్లో ముఖ్యమైన పదవిపై కన్నేసిన కొంత మంది రాజకీయ నేతలు కొబ్బరితోటపు అనేక విధాలుగా ఫిర్యాదులు చేయడం, రైతుల్లో ఐక్యత దెబ్బతీయడం, ఫెడరేషన్‌లో రాజకీయ జోక్యం మితిమీరడం వంటి కారణాలతో అంత వరకు సక్రమంగా సాగిన ఫెడరేషన్ ఒక్కసారిగా మూలకు చేరింది. ప్రజాప్రతినిధులు కూడా ఆ విషయంలో చొరవ తీసుకోకపోవడంతో రైతుల ప్రయోజనాల కోసం కోకోనట్ బోర్డు ద్వారా సంప్రదింపులు చేపట్టకపోవడం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా చికాఫ్ పరిస్థితి తారుమారైంది. కోకోనట్ అభివృద్ధి బోర్డు ద్వారా దేశంలోనూ కేరళ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్ తదితర రాష్ట్రాల్లో కొబ్బరి అభివృద్ధికి విశేషంగా ప్రోత్సాహకాలు అందజేస్తున్నప్పటికీ శ్రీకాకుళం జిల్లా పట్ల సవతిప్రేమ చూపడంలో ఔచిత్యం ఏమిటో ఈ ప్రాంత పెద్దలకే తెలియాలి. ఇప్పటికైనా అన్ని వర్గాలు సమాలోచన చేసి కొబ్బరి

రైతులు అన్యాయానికి గురి కాకుండా కొబ్బరి పంట మరింత అభివృద్ధి చెందేలా జాతీయస్థాయిలో ఉద్దానం కొబ్బరికి మంచి ఖ్యాతి వచ్చేలా పెద్దలంతా కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది.